| S. No. | Date | Publication | Headline | Edition |
|---|---|---|---|---|
| 1 | 16th March 2022 | Sakshi | Havells focused on Premium fans | Print Hyderabad |

# ప్రీమియం ఫ్యాన్లపైనే హావెల్స్ ఫోకస్



నూతన శ్రేణితో రవీంద్ర సింగ్ నేగి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎలక్ట్రికల్ ఉత్పత్తుల తయారీలో ఉన్న హావెల్స్.. డెకోరేటివ్, ప్రీమియం, సూపర్ ప్రీమియం ఫ్యాన్ల అమ్మకాలపైనే దృష్టిసారించింది. వినూత్న ఫీచర్లను కస్టమర్లు కోరుకుంటున్నారని కంపెనీ ఎలక్ట్రికల్, కంజ్యూమర్ డ్యూరబుల్స్ ప్రెసిడెంట్ రవీంద్ర సింగ్ నేగి తెలిపారు. ఎకో యాక్టివ్ శ్రేణిలో కొత్త మోడళ్లను ఇక్కడి మార్కెట్లో ప్రవేశపెట్టిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. 'రూ.1,700 ఆపై ధర ఉండే ఫ్యాన్లనే ఆఫర్ చేస్తున్నాం. అధిక శక్తిగల మోటార్, దుమ్మును నిరోధించే, సెన్సార్, ఎయిర్ ప్యూరిఫయర్, రిమోట్, మొబైల్ యాప్‌తో నియంత్రించే మోడళ్లపట్ల వినియోగదార్లు ఆసక్తి చూపిస్తున్నారు. ధరల శ్రేణి రూ.60 వేల వరకు ఉంది. రూ.8,000 కోట్ల భారత ఫ్యాన్ల విపణిలో 20 శాతం వాటాతో రెండవ స్థానంలో ఉన్నాం. దక్షిణాదిన ప్లాంటు పెట్టాలన్న ఆలోచన ఉంది' అని వివరించారు.